అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




పోలవరం ప్రాజెక్టు... ఏపీ ప్రతిపాదనపై

**తెలంగాణ తీవ్ర అభ్యంతరం**

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -77 ఆదివారం 25 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# అండగా నిలబడండి

- హైదరాబాద్ మెట్రో ఫేజ్2కు త్వరగా అనుమతులు ఇవ్వాలి ఆర్ఆర్ఆర్
- ఉత్తర, దక్షిణ భాగాలకు ఒకేసారి కేబినెట్ ఆమోదించాలి ఆర్ఆర్ఆర్‌కు
- సమాంతరంగా రైల్వేలైన్ ఇవ్వాలి
- సెమీకండక్టర్ రంగానికి సహకరించాలి
- మోడీకి ముఖ్యమంత్రి వినతి
- హైదరాబాద్‌కు 800 ఇవి బస్సులు
- కేంద్రమంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2కు త్వరగా అనుమతులు ఇవ్వాలని, అనుమతులు ఇచ్చే లా పట్టణాభివృద్ధి శాఖను ఆదేశించాలని ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చును రాష్ట్ర ప్ర భుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని సిఎం రేవంత్‌రెడ్డి ప్రధానితో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోడీతో ఢిల్లీలో శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ ప్రధానమంత్రి దృష్టికి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను తీసుకెళ్లారు.

## కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా

# పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు



**న్యూఢిల్లీ,/మే 24(జర్నలిస్ట్ వార్త):** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించ వచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్‌కి సంబంధించిమిగతాది 2లో...

## కేరళను తాకిన

# రుతుపవనాలు

- 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి
- రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం

**తిరువనంతపురం/మే 24(జర్నలిస్ట్ వార్త):** నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకా యి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరి సారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిం చాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతు పవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతు పవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడా ది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు**మిగతాది 2లో...**





## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

- కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి

**/న్యూఢిలీ/మే 24(జర్నలిస్ట్ వార్త):** :హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులుమిగతాది 2లో...

## మా పార్టీలో అంతర్గత

# ప్రజాస్వామ్యం



### కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్

- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు

**హైదరాబాద్,/మే 24(జర్నలిస్ట్ వార్త):** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులుమిగతాది 2లో...



# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- రోడ్ల నిర్మాణాల్లో అటవీ అధికారులు ముందుకు రావాలి
- అటవీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్,/మే 24(జర్నలిస్ట్ వార్త):** గిరిజన గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని, గూడాలకు రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక **మిగతా 2లో...**

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

- గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పుడే మరిచారా
- సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు

**అమరావతి/మే 24(జర్నలిస్ట్ వార్త):** తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని..

**మిగతాది 2లో...**



## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో

# భారీ అవకతవకలు

- మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
- ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట,/మే 24(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగా యని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిష న్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వ రం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపో యే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపా ల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నా రు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పని సరిగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్



నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు **మిగతాది 2లో...**

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం–ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి–÷–టటె–డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు–చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమిషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పిం చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

# మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

**- ఆర్ఆర్ఆర్‌కు ఆర్థిక అనుమతులు మంజూరు చేయండి**

**- ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, మే 24:** నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు–చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు–చేయాలని ప్రధానిని కోరారు.

# కెసిఆర్ చుట్టూ ఉన్నదెయ్యాలు ఎవరో కనుక్కోవాలి: పొన్నం

**హైదరాబాద్,మే24:** కెటిఆర్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఏం అనలేక కాంగ్రెస్ పై బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కెసిఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కనుక్కోవాలని అన్నారు. కెటిఆర్ ముందు బిఆర్ఎస్ సమస్యను పరిష్కరించి.. కాంగ్రెస్ గురించి మాట్లాడాలని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.




# కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ– తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ–వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు– అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు–పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# అండగా నిలబడండి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ మెట్రో రైలును నగరంలోని ఇతర ప్రాంతాల కు విస్తరించాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. 10 ఏళ్లలో ఉన్న ప్రభుత్వం మెట్రోకు సంబంధించి ఎలాంటి విస్తరణ చేపట్టలేదని ముఖ్యమంత్రి రేవంత్ ప్రధాని మోడీతో పేర్కొన్నారు. ప్రస్తుతం మెట్రో ఫేజ్– 2 విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించామని, ఫేజ్ 2లో 5 కారిడార్లు ఉన్నాయని, మొత్తం 76.4 కి.మీలని, ఇది కేంద్రం, రాష్ట్రం కలిసి చేపట్టాల్సిన ప్రాజెక్ట్ అని, మొ త్తం ఖర్చు రూ.24,269 కోట్లు చెప్పారు. అందులో కేంద్రం వాటా 18% (రూ.4,230 కోట్లు), రాష్ట్రం వాటా 30% (రూ.7,313 కోట్లు), రుణం 48% (రూ.11,693 కోట్లు) అని ప్రధానికి సిఎం వివరించారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్– 2కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం 2024, నవంబర్ 4న కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు సమర్పించిందని, వాటిపై కేంద్రం కొన్ని అనుమానాలను వ్యక్తం చేయగా సమాధానాలు ఇచ్చినట్టు తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్–2కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్ఆర్ఆర్ భూ సేకరణలో 50% వ్యయం

హైదరాబాద్ చుట్టూ రెండు జాతీయ రహదారులతో ప్రాం తీయ రింగ్‌రోడ్డును (ఆర్ఆర్ఆర్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందని ప్రధాని మోడీతో సిఎం రేవంత్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ (ఎన్‌హెచ్ 161)లో ఆర్ఆర్ఆర్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నా రు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో చౌటుప్పల్ %–% అమన్‌గల్ %–% షాద్‌నగర్ %–% సంగారెడ్డి (ఎన్‌హెచ్65) తదితర ప్రాంతాల్లో ఆర్ఆర్ఆర్ నిర్మాణం జరుగుతుందని సిఎం రేవంత్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి భూముల సేకరణకు 2022లో ప్రారంభమయ్యిందని, ఈ భూ సేకరణ వ్యయంలో రాష్ట్రం 50శాతం భరిస్తోందని సిఎం ప్రధానికి తెలిపారు. 90శాతం భూములకు సంబంధించిన ప్రపోజల్స్ ఎన్‌హెచ్‌ఏఐకి పంపామని, ఎన్‌హెచ్‌ఏఐ కూడా టెండర్లు పిలిచిందన్నారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంతో కలిపి ఏక కాలంలో చేపట్టాలని ప్రధాని మోడీకి సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ వృద్ధితో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని సిఎం రేవంత్ తెలిపారు. ఇప్పుడున్న ఓఆర్ఆర్ రానున్న 5 సంవత్సరాల్లో సరిపోదని ఇప్పటికే ఓఆర్ఆర్ పై రోజుకు లక్షకు పైగా వాహనాలు ప్రయాణిస్తున్నాయని సిఎం పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పూర్తయిన తర్వాత దక్షిణ భాగం నిర్మాణం చేపడితే భూ సేకరణ, నిర్మాణ వ్యయం భారీగా పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల రెండు భాగాలను కలిపి ఒకేసారి పూర్తి చేస్తే సరైన ఉపయోగం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50శాతం భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రైల్వే లైన్ రీజినల్ రింగ్‌రోడ్డుకు సమాంతరంగా 370 కిమీ పరిధిలో రైల్వే లైన్ ప్రతిపాదించామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ డ్రైపోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 35శాతం ఔషధాలను ఉత్పత్తి చేస్తోందని, బందరుపోర్ట్ %–% డ్రైపోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవే సరుకు రవాణా ఖర్చు తగ్గించడంతో పాటు ఎగుమతులకు దన్నుగా నిలుస్తుందన్నారు. తయారీ రంగానికి ప్రోత్సాహకరంగా ఉండడంతో పాటు నూతన ఉద్యోగాలు సృష్టిస్తుందని అన్నారు.

సెమీకండక్టర్ రంగానికి మద్దతు ఇవ్వాలని ప్రధాని మోడీకి సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం)కు తెలంగాణ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. పరిశ్రమలకు స్థలాలు, నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక సదుపాయాలు హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలంగాణ ఐఎస్ఎం ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం తెలపాలని, దానివల్ల పెట్టుబడిదారులకు నమ్మకాన్ని కలిగించి ఉద్యోగాలు సృష్టిస్తుందని, 2030 నాటికి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలన్న లక్ష్యానికి తోడ్పాటునందిస్తుందన్నారు.

రక్షణ రంగ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ప్రధానికి సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ, –ప్రైవేటు సంయుక్త భాగస్వామ్యంలో, ఎంఎస్ఎంఈల్లో ఉన్న రక్షణ రంగ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు– వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమొక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు–ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు– స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. రహదారి సదుపాయం లేకపోతే తమ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మా ప్రాంతం అభివృద్ధి కావద్దా అని నిలదీశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయని తెలిపారు. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలని మంత్రి సీతక్క కోరారు.అటవి చట్టాలను ఉల్లంఘించాలని తాము చెప్పడం లేదని మంత్రి సీతక్క అన్నారు. సరైన రహదారులు సదుపాయాలు రాక తాము చీకట్లోనే మగ్గిపోవాలా అని ఆందోళన వ్యక్తం చేశారు మంత్రి సీతక్క. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయని అన్నారు. ఆదివాసీలు ఆదిమానవులలాగానే మిగిలిపోతారని చెప్పుకొచ్చారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్‌లను అందుబాటు–లోకి తెచ్చామని గుర్తుచేశారు. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయని వాపోయారు. వన్యప్రాణులకు ప్రమాదమని రహదారులు వేయనీయకపోతే ఎలా అని ప్రశ్నించారు. వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడవచ్చని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా అయితే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయని.. వాటిని వర్తింపజేసి ములుగు, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం వంటి తదితర ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించాలని సూచించారు. మేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి సీతక్క కోరారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

కేరళను తాకా యని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తు న్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతు పవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు–ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా–టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు–లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు–, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
ఆదివారం 25 మే 2025

# ఉత్తర తెలంగాణ వైద్యరంగంలో ఎంజీఎం తల్లి లాంటిది

- పేద,మధ్యతరగతి ప్రజల వైద్య సేవలకు ఎంజీఎం కీలకపాత్ర
- ఆసుపత్రి అభివృద్ధి, పరిశుభ్రత బాధ్యతగా తీసుకువాలి
- వైద్య సిబ్బంది, వైద్యుల పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాయిని
- తీరుమారకపోతే బదిలీపై వెళ్ళండి, పేద ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా ఉండాలి..
- మౌలిక వసతుల పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది బాధ్యత రాహిత్యంగా ఉన్నారు.
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ఎంజీఎం ఆసుపత్రి అకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే నాయిని
- వారి వెంట పాల్గొన్న ఎమ్మెల్సీ, కుడా చైర్మన్







**వరంగల్/మే 24(జర్నలిస్ట్ వార్త):** ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు వైద్య రంగంలో మెరుగైన సేవలు అందిచడంలో ఎంజీఎం ఆసుపత్రి తల్లి లాంటిదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డుల్లో మొదటగా పర్యటించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అత్యవసర సేవ విభాగంలో ఉన్న ఎక్స్ రే,ల్యాబ్, ఆక్సిజన్ స్టోర్, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ లను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న భోజనం, బోజన శాల (డైట్) పరిశీలించారు. పురుషుల, మహిళల వార్డ్, ఫార్మసీ స్టోర్, చిన్నపిల్లల అత్యవసర విభాగ కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలోని పలు వార్డులలో అపరిశుభ్రత కనిపించడం, వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, రిజిస్టర్ లను సరిగా ఉంచుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా వార్డుల ఇంచార్జ లపై అసహనం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు గుండె లాంటి ఆసుపత్రిని బాధ్యతాయుతంగా ఉంచుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది, వైద్యులు, అధికారులు నైతిక బాధ్యతగా వ్యవహరించి ఆసుపత్రి పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ప్రజలకు సేవలందించంలో ఆసుపత్రి నిర్వహణ పట్ల అభద్రతా భావం కలిగిన వారిని వెంటనే విధుల నుంచి తప్పించాలని అన్నారు. పని చేయలేని పక్షంలో స్వచ్ఛందంగా బదిలీల వైపు వెళ్లాలని ఆదేశించారు. ఈ తనిఖీ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ఎంఓ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .









## చర్చి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

**- పనులు ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

**వరంగల్/మే 24(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఖాజీపేట 62వ, డివిజన్ రహమత్ నగర్ లో శనివారం రూ.10 లక్షలతో సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.





## సర్వేయర్లకు శిక్షణ తరగతులు

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్/మే 24(జర్నలిస్ట్ వార్త):** భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేటలోని సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు థియరీ ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూభారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు.













## 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు అవగాహన తరగతులు

వరంగల్/మే 24(జర్నలిస్ట్ వార్త): ఇటీవల 10వ, తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రత్యేక దృష్టి పెట్టారు. విద్యార్థుల్లో ప్రోత్సాహం, ప్రేరణ కల్పించడానికి ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించారు.

అందులో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదవ తరగతి పరీక్ష రాసి ఫెయిల్ అయిన 649 మంది విద్యార్థులకు శనివారం జిల్లావ్యాప్తంగా గీసుగొండ, సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో విద్యార్థులకు అధికారులు, నిపుణుల చేత ప్రత్యేకంగా ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించారు. పదవ తరగతిలో విఫలమైన పిల్లలు నిరుత్సాహపడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అన్నారు. వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశమని, ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమేనని భవిష్యత్తును నిర్ణయించదని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితుల సహకారంతో మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణం కావాలన్నారు. జీవితం అంటే కేవలం మార్కులే కాదని, అసలు అవి దేనికి ప్రామాణికమే కాదని, ఫెయిల్ అయినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని, మేధావులు క్రీడాకారుల వ్యాపారులు పరీక్షల్లో తప్పిన వారేనని తెలిపారు. విఫలానికి కారణాలు తెలుసుకొని ఓడిపోయిన ప్రతిసారి పట్టుదలతో చదివి విజయం సాధించాలని విద్యా నిపుణులు, అధికారుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో 11 మండలాల ప్రత్యేక అధికారులు డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్, మండల విద్య శాఖ ఆధికారులు, ప్రాధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



















# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 90.706 కిలో ల గంజాయి దహనం




**తల్లాడ/మే24(జర్నలిస్ట్ వార్త):** వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్ , ఖమ్మం రూరల్, ఖానాపురం హావేలి, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వైరా,తల్లాడ, సత్తుపల్లి, వేంసూరు, వీఎం బంజర, ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లు లేని వ్యాపారుస్తులపై డి ఎల్ పి ఒ ఆగ్రహం.

**-జిపి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించకుంటే చర్యలు తప్పవు.**



**వేలేరు/మే24(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండలంలో ఎన్నో ఏండ్లు గా లైసెన్సులు లేకుండా వివిధ రకాల వ్యాపారం చేసే యాజమాన్యంపై హనుమకొండ డి ఎల్ పి ఓ గంగా భవాని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో పలు వ్యాపారస్తుల షాపులపై ఆకస్మిక తనిఖీ చేయగా ఏఒక్కరి వద్ద కూడా ట్రేడ్ లైసెన్స్ లు లేక పోవడమే కాకుండా డి ఎల్ పి ఒ పై తిరుగుబాటు కు ప్రయత్నిచ గా ఇది గమనించి డి ఎల్ పి ఒ గ్రామపంచాయతీ కార్యదర్శి జూల రవి కుమార్,గ్రామ కారోబార్లు చింతల సాంబయ్య, సిద్దేశ్వర కళ్యాణ్ ల పై ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్ ఐ సురేష్ సమక్షంలో బెల్ట్ షాప్ నిర్వహణ అధికారి తో చికెన్ షాపు యాజమాన్యం తో పాటుగా పలు షాపుల యాజమాన్యం కు నోటీసులు మంజూరు చేసి ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని అలాగే అనుమతులు లేకుండా నిర్మించే చేపట్టరాదని ఇండ్లను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. వ్యాపారస్థులు లైసెన్సులు లేకుండా వ్యాపారం చేసుకోవడం వలన లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామపంచాయతీకి నిధులు రాకపోవడంతో ఏ విధంగా ప్రశ్నించారు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జూల రవికుమార్ చింతల సాంబయ్య,సిద్దేశ్వర కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన




**వేలేరు/మే24(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై శనివారం కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని వేలేరు మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా హౌసింగ్ డి ఇ సిద్దార్థ నాయక్ హాజరై మాట్లాడుతూ తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలుపుతూ లబ్ధిదారులు ప్రభుత్వ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారు నియమ నిబంధనలు పాటించాలని వారికి కావాల్సిన ఇసుక, మొరం లాంటి వాటికోసం మండల అధికారుల అనుమతులు తీసుకోవాలని కోరారు. తహసిల్దార్ కోమీ మాట్లాడుతూ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక, మొరం కావలసినవారు కార్యాలయంలో సంప్రదించాలని అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శులు తక్షణమే రేషన్ కార్డుల విధివిధానాలను పూర్తిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీ సర్ చాణక్య, డి ఎల్ పి ఒ గంగా భవాని,ఎంపీడీఒ లక్ష్మీ ప్రసన్న, ఎం ఆర్ ఒ కోమి, హౌజింగ్ ఎ ఇ సుష్మ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నంబాల కేశవరావు అంత్యక్రియలు



మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అంత్యక్రియలు సోమవారం ఉదయం స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా జియన్నపేటలో జరుగనున్నాయి. కేశవరావు మృతదేహం కోసం ఆయన సోదరుడు శనివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుండి బయలుదేరి వెళ్లారు. ఆదివారం ఆయన మృతదేహాన్ని ఆయన సోదరునికి పోలీసులు అప్పగించనున్నారు.అనంతరం తన స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహిస్తారు.

# అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులోకి తీసుకురావాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాళేశ్వరం/మే24(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామి దర్శనానికి క్యూ లైన్ ఉన్న భక్తులతో మాట్లాడారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మూర్ఛ వచ్చి పడిపోగా, భక్తురాలు సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంగా తక్షణమే తక్షణ వైద్య సేవలు అందించడానికి వీలుగా దేవాలయంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని వాకి టాకీ ద్వారా వైద్యాధికారులను ఆదేశించారు. దేవాలయం వద్ద



భక్తుల రద్దీ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితులకు తక్షణ వైద్యసహాయం అందించేలా అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేయాలని సూచించారు.రానున్న మూడు రోజులు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, ముందస్తు చర్యలు తీసుకోవడం అనివార్యమని తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయం సమీపంలో అంబులెన్స్‌ను 24 గంటల పాటు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.అదేవిధంగా, అత్యవసర వైద్య సేవలకు అవసరమయ్యే వైద్య సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నామని, మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనవ్వకుండా ఉండేందుకు అధికారులు వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
మూర్ఛ, కళ్ళు తిరిగి పడిపోయిన మహిళను హుటాహుటిన వైద్య సేవలకు తరలించడం పట్ల సిబ్బందిని అభినందించారు.

# పండగలా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

**- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**




**తల్లాడ/మే24(జర్నలిస్ట్ వార్త):**
పెదప్రజల కల నెరవేరిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పండగలా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీచేశారు. తల్లాడ మండలం- ఆర్.బి గార్డెన్స్ లో మీ ఇంటి ఆడపడుచు లా ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యాక పాలుపొంగించి, మీ ఇంటి గృహప్రవేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నిర్మాణం లో భాగంగా తల్లాడ మండలం లోని అన్ని గ్రామాల వారీగా 525 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,

శనివారం మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో , శనివారం ఇందిరమ్మ ఇల్లుగృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు.

దళిత నియోజకవర్గమైన మన అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క కి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కి, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రజలందరూ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ లో ఎమ్మార్వో గృహ నిర్మాణ శాఖ డి ఈ ,ఎంపీడీఓ, ,హౌసింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు.తల్లాడ మండలంలో ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, తల్లాడ మండలం లో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని
తెలిపారు.తెలంగా ణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గ్రామీగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ తూము వీరభద్రరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ కిరణ్, రాయల రాము, గుర్రం శ్రీను, దిరిసాల నరసింహ రావు,వీరారెడ్డి,జక్కంపూడి కిషోర్, గోవింద్ శ్రీను, దీవెల కృష్ణయ్య గణేషుల రవి, లక్ష్మా రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, తల్లాడ ఎస్సై కొండలరావు,
మండలం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి





**వరంగల్/మే 24(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట, కీర్తి నగర్లలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ఇమినైజేషన్ సెషన్స్ పర్యవేక్షించారు. శనివారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో మునిసిపాలిటీ సిబ్బందికి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. సాధారణంగా ఎండాకాలంలో చర్మ వ్యాధులు, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, సన్ స్ట్రోక్ మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారంతా అసంక్రమిత వ్యాధులకు పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సలహా ప్రకారం క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే వ్యాధులు కుదుటపడే అవకాశం ఉంటుందన్నారు. సంక్రమిత వ్యాధులు వ్యాపిస్తే తక్షణమే డాక్టర్ సలహా తీసుకుని చికిత్స తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ కు దగ్గరలో ఉన్న ఇటుక బట్టీల వరకు వెళ్లి వ్యాక్సినేషన్ సెషన్ పరిశీలించారు. అనంతరం ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, కామెర్లు, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలన్నారు. ప్రజలు ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించి వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని చెప్పారు. ప్రతి ఆరోగ్య మందిరంలో ఓ ఆర్ ఎస్ కార్నర్ నిర్మించాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని, ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిఓలు కొర్నెల్, వైకుంఠం, ఆరోగ్య కార్యకర్తల, మునిసిపాలిటీ సూపర్వైజర్స్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**రాయపర్తి/మే24(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి చెందిన సంగెమ్ యాకయ్య,మచ్చ కొమురయ్య (లైబ్రరీ) ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శనివారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,గుడ్ల గురునాథం,ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి, మైస వెంకటేశం, చందు లక్ష్మన్, ఉబ్బని కిషోర్, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.






# సరస్వతి పుష్కరాలు 10వ రోజు

# భక్తుల రద్దీతో సందడి




**కాళేశ్వరం/మే24(జర్నలిస్ట్ వార్త):** సరస్వతి నదీ పుష్కరాలు కొనసాగుతున్న నేపథ్యంలో కాళేశ్వరంలో సరస్వతి పుష్కర ఘాట్ లో శనివారం ఉదయం నుండే భక్తుల రద్దీ పెరిగింది ఉదయం నుంచే వేలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం ఘాట్ కు తరలివస్తున్నారు.

ప్రభుత్వం తరఫున పుష్కర స్నానాల కోసం భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. శుద్ధమైన నీటి సరఫరా, వైద్య సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి.కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తున్నారు. రద్దీ నియంత్రణ చర్యల్లో భాగంగా తాత్కాలిక బస్ స్టాండ్, పార్కింగ్ ప్రదేశాల నుండి భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. పోలీస్ శాఖ, రెవెన్యూ, పంచాయతీ, ఆరోగ్య శాఖలు, ఆర్ డబ్ల్యూఎస్, దేవస్థానం తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో యంత్రాంగం పూర్తి స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పనలో నిమగ్నమయ్యారు. ఉదయం నుండి భక్తుల రద్దీ కొనసాగుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సౌకర్యాలు పర్యవేక్షణ చేస్తూ వాకి టాకీ ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడా రహదారులు బురదమయం కాగా ఎలాంటి ఇబ్బంది పడకుండా పీఆర్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా స్టోన్ డస్ట్ వేయాలన్న ఆదేశాల సిబ్బంది స్టోన్ డస్ట్ వేస్తున్నారు.

## భక్తులకు సూచనలు

పుష్కర స్నానాలకు విచ్చేయు భక్తులు జిల్లా యంత్రాంగపు సూచనలు, సలహాలు పాటించాలి. వృద్ధులు, పిల్లలు, గర్భిణులు ఎక్కువ రద్దీ సమయాల్లో పుణ్యస్నానాలు చేయు సందర్భంలో అప్రమత్తంగా ఉండాలి. భక్తులు బారికేడింగ్ దాటి త్రివేణి సంగమంలోకి వెళ్ళకూడదు. నిర్దేశించిన ప్రాంతంలోనే భక్తులు పుష్కర స్నానాలు ఆచరించాలి. ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణమే సమీపంలోని వైద్య కేంద్రంలో వైద్య సేవలు తీసుకోవాలి. అధిక రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే అవకాశముండటంతో ఉచిత రవాణా సేవలు వినియోగించుకుని భక్తులు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి. సురక్షిత పుష్కర స్నానాలు ఆచరించి సరస్వతి అమ్మవారి దీవెనలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

# నూతన వాదువరులను ఆశీర్వదించిన ప్రముఖ నేతలు






**సత్తుపల్లి/మే24(జర్నలిస్ట్ వార్త):** స్థానిక విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు కుమార్తె కావ్య-మహేష్ ల వివాహ వేడుక స్థానిక లక్ష్మీ ప్రసన్న కళ్యాణ మండపంలో శనివారం ఘనంగా జరిగింది . వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు, అధికారులు, అనధికారులు, ప్రముఖులు, విద్యాసంస్థల , స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు, సహాయ పోలీస్ కమాండెంట్లు, సత్తుపల్లి ,వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, వరప్రసాద్ ,
ట్రాన్స్కో ఏడీఈ కిరణ్ కుమార్ (ఖమ్మం), సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల సంఘ అధ్యక్షులు గుర్రం కాంతారావు, బిజెపి ,సిపిఎం, సిపిఐ తదితర పార్టీల బాధ్యులు, ఖమ్మం ,పాలేరు, మధిర, కామేపల్లి, సత్తుపల్లి డివిజన్ ల విద్యాసంస్థల సంఘ ప్రతినిధులు , లైన్స్ క్లబ్, సృజన, లైవ్ , నవరస కళాపరిషత్ తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నూతన వధూవరులనుఆశీర్వదించారు.

# రూ.3.49 కోట్ల విలువ గంజాయి పట్టివేత



భద్రాద్రి :కొత్తగూడెం పోలీసులు శనివారం భారీ ఎత్తున గంజాయిని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా సంయుక్తంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ సమీపంలో ఉన్న ఎసిఎ సులానగర్ మినిస్ట్రీ చర్చి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్కార్ట్‌గా వస్తున్న కారుతోపాటు వ్యాన్‌ను ఆపి తనిఖీ చేశారు. అందులో 698 కిలోల నిషేధిత గంజాయిని గుర్తించారు. దీని మొత్తం విలువ సుమారుగా రూ.3 కోట్ల 49 లక్షలు విలువ ఉంటుందని అంచనా వేశారు. వ్యాన్‌లో ఉన్న ముగ్గురు వ్యక్తులను, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేశారు. గంజాయిని అక్రమ రవాణాకు ఉపయోగించిన వ్యాను, కారును, 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఎపిలోని సీలేరు అటవీ ప్రాంతం నుంచి హర్యానా రాష్ట్రం, కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఈ గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఈ గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో హర్యానా రాష్ట్రానికి చెందిన సందీప్‌కుమార్ అలియాస్ రింకు, లక్విందర్, అమర్‌నాథ్ కుమార్ అలియాస్ అమర్‌నాథ్, పవన్‌కుమార్, రాజ్‌కుమార్ అలియాస్ వినోద్, కృషన్‌కుమార్ అలియాస్ కాలే ఉన్నారు. వీరికి గంజాయి అమ్మిన వ్యక్తి హరిఖారా, ప్రిన్స్‌కుమార్‌లుగా గుర్తించారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. కోట్ల రూపాయల విలువ చేసే గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ సురేష్, రాజేందర్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, ఎస్‌ఐలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని జిల్లా ఎస్పి రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడకూడదు

## -ఎంపీడీవో జి కిషన్ నాయక్




**రాయపర్తి/మే24(జర్నలిస్ట్ వార్త):** పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అని మండల ఎంపీడీవో జి కిషన్ నాయక్ మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైక్య భవనంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు నిపుణుల చేత ప్రత్యేక ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ పదవ తరగతిలో విఫలమైన పిల్లలు నిరుత్సాహపడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అని అన్నారు. వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశమని, ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని, భవిష్యత్తును నిర్ణయించదని, విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితుల సహకారంతో మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణం కావాలన్నారు. జీవితం అంటే కేవలం మార్కులే కాదని, అసలు అవి దేనికి ప్రామాణికమే కాదని, ఫెయిల్ అయినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని, మేధావులు క్రీడాకారుల వ్యాపారులు పరీక్షల్లో తప్పిన వారే అని, విఫలానికి కారణాలు తెలుసుకొని ఓడిపోయిన ప్రతిసారి కసితో చదివి విజయం సాధించాలని విద్యా నిపుణులు, అధికారుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఏపిఎం కిరణ్ కుమార్, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు రావుల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ లో నేర్చుకున్న విషయాలను బోధనలో వినియోగించాలి





**రాయపర్తి/మే24(జర్నలిస్ట్ వార్త):** శిక్షణ లో నేర్చుకున్న విషయాలను పాఠశాల స్థాయి బోధనకు అన్వయం చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని మండల విద్య శాఖ అధికారి వి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలం కెపాసిటీ బిల్డింగ్ ఐదు రోజుల శిక్షణ లో భాగంగా చివరి రోజు ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా శిక్షణార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట లో విద్యార్థుల నమోదు పెంచాలని కోరారు. రాయపర్తి మండలాన్ని చదువులో ముందుంచాలని కోరారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పడాల తిరుపతి చివరి రోజు స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రజనీకాంత్ రెడ్డి, అశోక్ కుమార్, నవీన్ కుమార్, సౌజన్య,వెంకటరమణ, అబ్దుల్ సాబీర్ , జయప్రకాష్ , దయానంద్,సి ఆర్ పిలు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆశీస్సులతో ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ

## జక్కంపూడి కిషోర్



**తల్లాడ/మే24(జర్నలిస్ట్ వార్త):** ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, ఆశీస్సులతో ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ చేయడం జరిగిందనిజక్కంపూడి కిషోర్ అన్నారు. శనివారంతల్లాడ మండలం ఆర్బి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇందిరమ్మ ఇల్లు పట్టాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ హాజరై. తల్లాడ మండలంలోని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. బిల్లుపాడు గ్రామానికి జుక్కుల లక్ష్మయ్య కి అర్హులైన పేదలకు ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తులో విజయవంతం చేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, దీవె ల కృష్ణయ్య,, కటికి కిరణ్, భూక్య అంజి, నాయకులకు ఉన్నత అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# పాలిసెట్ ఫలితాలు విడుదల

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి పాలిసెట్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం పాలిసెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలో మొత్తం 83, 364 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఫలితాలను పాలిసెట్ అధికారిక వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచామని..విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల 13న పాలిటెక్నికల్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పాలిసెట్ -2025) నిర్వహించిన పరీక్షకు 98,858 మంది హాజరు కాగా, వారిలో 83,364 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసి విభాగంలో 81.88 శాతం, ఎంబైపిసి విభాగంలో 84.33 శాతం ఉత్తీర్ణత నమోదైందని పేర్కొన్నారు.

# ఏపీ సంస్కరణలు దేశానికే ఆదర్శం..

## చంద్రబాబు పాలనపై ప్రధాని మోదీ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంస్కరణలు, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. శనివారం జరిగిన పదో నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలు ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన కొనియాడారు. నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ చేపట్టిన సంస్కరణలను అన్ని రాష్ట్రాలు పరిశీలించి, అధ్యయనం చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన వృద్ధి ప్రణాళికలో ఇతర రాష్ట్రాలకు కూడా ఉపయోగపడే అనేక అంశాలు ఉండవచ్చు," అని పేర్కొన్నట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 22,



2025న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు నివాళులర్పించారు. ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ బలగాలు సాధించిన విజయాన్ని ఆయన అభినందించారు. సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ కనబరిచిన దృఢమైన నాయకత్వాన్ని, దేశ స్వావలంబన, స్థితిస్థాపకతను చంద్రబాబు ప్రశంసించారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేర్చడంలో ప్రధాని మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల్ జీవన్ మిషన్ వంటి పరివర్తనాత్మక సంస్కరణలు భారతదేశ అభివృద్ధి స్వరూపాన్నే మార్చేశాయని ఆయన కొనియాడారు. సరైన సమయంలో సరైన నాయకుడు ఉండటం దేశాన్ని ప్రతిష్ఠాత్మక లక్ష్యాల దిశగా నడిపించడంలో కీలకమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. "వికసిత భారత్ ఏ2047 కోసం వికసిత రాజ్యాలు" అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశం జరిగింది. శతాబ్ది ఉత్సవాల నాటికి భారతదేశాన్ని సుసంపన్నమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్చలు జరిగాయి. వ్యవస్థాపకత, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిని వేగవంతం చేయడం, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చడం వంటి అంశాలపై మండలి సభ్యులు చర్చించారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తూ, జాతీయ అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా సామూహిక ప్రగతికి సంబంధించిన కీలక నిర్ణయాలు, ఫలితాలను సమీక్షించినట్లు సమాచారం.

# సేమ్ సీన్... వైసీపీ కేంద్ర కార్యాలయం సమీపంలో నిప్పు పెట్టిన దుండగులు

తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలో మరోసారి అగ్నిప్రమాదం జరగడం కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ కార్యాలయం దగ్గర ఉన్న పచ్చదనానికి నిప్పుపెట్టారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వైసీపీ కేంద్ర కార్యాలయానికి దగ్గర్లో ఉన్న గ్రీనరీలో అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై వైసీపీ కార్యాలయ సిబ్బంది తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యకు పాల్పడి ఉంటారని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.




గతంలో కూడా ఇదే తరహాలో రెండుసార్లు అగ్నిప్రమాదాలు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన మొదటిసారి ఇలాంటి ఘటనే చోటుచేసుకోగా, ఆ మరుసటి రోజే, అంటే ఫిబ్రవరి 6న, పార్టీ ఆఫీసు ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఘటనకు సంబంధించి సీసీ కెమెరా ఫుటేజ్‌ను అందించాలని పోలీసులు ఫిబ్రవరి 7న పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారు. అయితే, ఆ రోజు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఫుటేజ్ అందుబాటులో లేదని వైసీపీ కార్యాలయ సిబ్బంది పోలీసులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. దీంతో పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. వరుసగా జరుగుతున్న ఈ అగ్నిప్రమాద ఘటనలు వైసీపీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద భద్రతా ఏర్పాట్లపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేసే చర్యల్లో భాగంగా, పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమయ్యేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం.

# ఎల్ఐసీ సంచలనం: 24 గంటల్లో లక్షల పాలసీలు, గిన్నిస్ రికార్డు!

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో అత్యధిక సంఖ్యలో బీమా పాలసీలను విక్రయించి గిన్నిస్ వరల్డ్ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది జనవరి 20వ తేదీన ఈ అసాధారణ విజయాన్ని అందుకున్నట్లు ఎల్ఐసీ తాజాగా ఓ ప్రకటనలో అధికారికంగా తెలియజేసింది. తమకున్న భారీ ఏజెంట్ల వ్యవస్థ వల్లే ఈ ఘనత సాధ్యమైందని, దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించిందని సంస్థ పేర్కొంది.

జనవరి 20న దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసీ ఏజెంట్లు అద్భుతమైన పనితీరు కనబరిచారు. ఆ ఒక్క రోజే, ఏకంగా 4,52,839 మంది ఏజెంట్లు కలిసి మొత్తం




5,88,107 జీవిత బీమా పాలసీలను జారీ చేసినట్లు ఎల్ఐసీ తెలిపింది. బీమా రంగ చరిత్రలో కేవలం 24 గంటల్లో ఇన్ని పాలసీలు జారీ కావడం ఇదే మొట్టమొదటిసారని సంస్థ తెలిపింది.

తమ ఏజెంట్లు తమ కార్యదక్షతతో ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పారని ప్రశంసించింది. ఇది తమ ఏజెంట్ల అలుపెరగని కృషికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడింది. ఎల్ఐసీ తన వినియోగదారులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే తమ ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది.

ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవమైన జనవరి 20న 'మ్యాడ్ మిలియన్ డే' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) అయిన సిద్ధార్థ మొహంతి, ప్రతి ఏజెంట్ కనీసం ఒక్క పాలసీ అయినా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఏజెంట్లు ఉత్సాహంగా పాల్గొని ఈ అరుదైన రికార్డును సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

# పోలవరం ప్రాజెక్టు... ఏపీ ప్రతిపాదనపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం

పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు



తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని ఆయన తన లేఖలో పునరుద్ఘాటించారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకుని, ఈ వివాదాస్పద ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగకుండా అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది

# నిర్దిష్ట సమయాల్లోనే ప్రోటోకాల్ దర్శనం

## -దుర్గగుడి ఈవో వి కే శీనా నాయక్



విజయవాడ, : కనకదుర్గమ్మ వారి దర్శనానికి వచ్చే విఐపి లందరూ నిర్దేశించిన సమయంలోనే ప్రోటోకాల్ దర్శనానికి రావాలని దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి, డిప్యూటీ కలెక్టర్ శీనా నాయక్ సూచించారు. సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వీఐపీల కోసం ప్రత్యేక టైమ్ స్లాట్ల లను కేటాయించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12.15 మధ్య శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహా నైవేద్య సమర్పణ నిమిత్తం అంతకు ముందు ఆనవాయతీ ప్రకారం ఆలయ శుద్ధి కార్యక్రమం ఉన్నందున ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

దేవస్థానంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున పార్కింగ్ సమస్య ఎదురవటం, నైవేద్య సమయంలో దర్శన విరామం వలన పసిపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు కొద్ది సమయం వేచి ఉండ వలసివస్తున్నందున ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు కాకుండా అంతకు ముందు, ఆ తరువాత సమయాలలో దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండుటవలన భక్తులు ఇబ్బంది పడకుండా, సకాలంలో శ్రీఅమ్మవారి దర్శనం త్వరితగతిన చేయించి సంతృప్తిగా వెళ్ళేందుకు గానూ ప్రతిరోజూ ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వి.ఐ.పి. దర్శనాలు నిలుపుదలకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతీరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 వరకు ఎప్పటి లాగనే 4 క్యూల్నైన్లద్వారా శ్రీఅమ్మవారి దర్శనం పరిపూర్ణంగా చేసుకొనవచ్చున్నారు. నైవేద్య విరామము, రద్దీ సమయలు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు వీల్కైనంత వరకు దర్శనానికి షెడ్యూల్ నిర్ణయించుకోవద్దని, వి.ఐ.పి.దర్శన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోమని స్పష్టం చేశారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరు దేవస్థానం అధికారులకు సహకరించాలని ఈఓ శినా నాయక్ విజ్ఞప్తి చేశారు.

# మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

- అంతర్జాతీయ యోగా నిర్వహించడం అదృష్టం
- హోం మంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్నం,:** భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన మోడీ

- ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెర
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శలు



**గుంటూరు,:** నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేట్ సంస్థలను కార్పొరేట్ రంగాలకు ధారాదత్తం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గుంటూరులోని ఆంధప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర స్థాయి పాటలు, కళారుపాలా శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు భావాజాలను అంతం చేయాలని చూస్తున్నారని చెప్పారు. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజా సమస్యలను ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. విదేశాలలో ఉన్న 70 లక్షల కోట్లు ఎన్నికలలో గెలవగానే భారత్ కు తెప్పిస్తానని చెప్పి మాట తప్పారన్నారు. ప్రజా సమస్యలు తీర్చకుండా ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడు తున్నారని రామకృష్ణ ఆరోపించారు. పహాల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు చనిపోవడం బాధాకరమన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడి మోడీ యుద్ధాన్ని ఆపేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక నరహంతక పరిపాలన చేస్తుందని విమర్శించారు. విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం అవుతామని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.



# పంజాబ్ కింగ్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ సీజన్ లో తమ ఆకరి మ్యాచ్ ఆడిన ఢిల్లీ.. బలమైన పంజాబ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి, సీజన్ ను విజయంతో ముగించింది. తమ ఆఖరి మ్యాచ్ లో బలమైన పంజాబ్ ను 6 వికెట్ల తేడాతో ఓడించిన ఢిల్లీ, సీజన్ ను విజయంతో ముగించింది.

అయితే, ఈ విజయంతో ఢిల్లీకి ఎలాంటి లాభం లేకపోయినప్పటికీ%ౌ% పంజాబ్ జట్టుకు అగ్రస్థానం ఆశలకు గండి పడినట్లైంది.

కాగా, ఈ మ్యాచ్ లో 207 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ%ౌ% ఆది నుంచే దూకుడుగా ఆడింది ఓవైపు వికెట్లు పడుతున్నా.. పంజాబ్ బౌలర్ లను ధాటిగా ఎదుర్కుంటూ.. కావాల్సిన పరుగులు దంచేసింది. ఈ క్రమంలో ఈ సీజన్ లో కన్సిస్టెన్సీతో ఆడిని కేఎల్ రాహుల్ (35), కెప్టెన్ ఫాఫ్ డూప్లిసిస్ (23), సెదికుల్లా అటల్ (22) రాణించగా.. కరుణ్ నాయర్ (44) అదరగొట్టాడు. ఇక సమీర్ రిజ్వీ (58) అర్ధశతకంతో అజేయంగా నిలవకగా.. ట్రిస్టన్ స్టబ్స్ (18) నాటౌట గా నిలిచాడు.

ఇక పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ రెండు వికెట్లు తీయగా%ౌ% మార్కో జాన్సెన్, ప్రవీణ్ దూబె ఒక్కో వికెట్ పడగొట్టారు.



# టీమ్ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

- వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ నియామకం
- ఇంగ్లండ్ పర్యటనకు జట్టు ప్రకటన



భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. IPL 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది



# బుమ్రాకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎందుకివ్వలేదు?

చాలా కాలంగా, జస్‌ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కానీ సెలెక్టర్లు గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే ఈ నిర్ణయం వెనుక కారణం కూడా వెలుగులోకి వచ్చింది. జట్టు ప్రకటన తర్వాత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రాను కాదని.. శుభ్‌మాన్ గిల్‌ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. అయితే బుమ్రా మొత్తం సిరీస్ ఆడతాడనే గ్యారెంటీ లేదని అగార్కర్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు టెస్టులకూ బుమ్రా అందుబాటులో ఉంటాడని తాను అనుకోలేదని అగార్కర్ అన్నారు. అతను మూడు మ్యాచ్‌లు ఆడినా లేదా నాలుగు మ్యాచ్‌లు ఆడినా, మనం ఫిజియో బృందంతో కలిసి దీనిని అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపారు. బుమ్రా ఫిట్‌నెస్, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను బట్టి స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, ఇంగ్లాండ్‌లో వరుసగా ఐదు టెస్టులు ఆడటం ఏ ఆటగాడికైనా సవాలు వంటిది. దానికి తోడు, కెప్టెన్సీ బాధ్యతను చేపట్టడం అతనికి మరింత ప్రమాదకరంగా ఉండేది. బుమ్రా గాయం చరిత్ర కూడా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలోని తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా భారత జట్టును విజయపథంలో నడిపించాడు కానీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీని తరువాత, అతను మైదానంలోకి తిరిగి రావడానికి చాలా సమయం పట్టింది. శుభ్ మన్ గిల్ అన్ని టెస్టులు ఆడేందుకు ఫిట్ గా ఉండటం, అందుబాటులో ఉండటం ఒక కారణమైతే..తన కెప్టెన్సీలో అవగాహన, సహనాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్నప్పుడు గిల్ తనను తాను వ్యూహాత్మకంగా ఉంటాడనే నమ్మకాన్ని నిరూపించుకున్నాడు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ సైతం అతనికి జట్టు నాయకత్వాన్ని అప్పగించింది. ఇంగ్లండ్ ను ఎదుర్కొండంపై క్లిష్టపరిస్థితుల్లో ఫాస్ట్ బౌలర్లపై కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. బుమ్రా పనిభారాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. అందుకే బుమ్రా ఎలాంటి ఒత్తిడి లేకుండా తన బౌలింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టగలిగేలా కెప్టెన్సీ బాధ్యతను గిల్‌కు ఇచ్చారు. ఇప్పుడు అందరి దృష్టి ఇంగ్లాండ్ క్లిష్ట పరిస్థితుల్లో తన కొత్త పాత్రలో టీమ్ ఇండియాను ఎలా నడిపిస్తాడనే దానిపై ఉంటుంది. **టీమిండియా జట్టు ఇదే:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధృవ్‌కే జురెల్, ధృవ్‌షింగ్‌టన్ జురెల్ జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్??లో సన్?రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్?లో 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది హైదరాబాద్ జట్టు. అయితే ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. అదే సమయంలో పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా నెట్‌రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (౦0.389) కంటే ఆర్సీబీ (౦0.255) వెనుకబడింది. అందుకే ఆర్సీబీని వెనక్కినెట్టింది పంజాబ్. ఆ జట్టుకు ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (94లిబీ 48బంతుల్లో 7ఐ4, 5ఐ6) అర్ధశతకంతో చెలరేగాడు. త్రుటిలో శతకం తప్పినా తన ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ(34బీ 17 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అనికేత్ వర్మ (26బీ 9 బంతుల్లో 1ఐ4, 3ఐ6), క్లాసెన్ (24బీ 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బాగానే ఆడారు. హైదరాబాద్ బ్యాటర్లలో నితీశ్ రెడ్డి (4) మినహా మిగతావారంతా కనీసం ఒక్క ఫోర్ కొట్టకుండా క్రీజును వీడలేదు. అభినవ్ మనోహర్ (12బీ 11 బంతుల్లో 1ఐ4), కమిన్స్ ( 13లిబీ 6 బంతుల్లో 1ఐ4) ఫర్వాలేదనిపించారు. బెంగళూరు బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సూయష్, కృనాల్ తలో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్యంతో రాయల్? ఛాలెంజర్స్ బెంగళూరు 189 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ తప్ప మిగతా నిరాశపరిచారు. తద్వారా ఓటమి చవిచూసింది.



# విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుంది

- టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడు
- కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ కీలక ప్రకటన

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంపై కొంతమంది అభిమానులకు ఇప్పటికీ నమ్మకం లేదు. చాలా మంది విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌ను తిరిగి తీసుకొని టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది మాజీ భారత క్రికెటర్లు కూడా విరాట్ కోహ్లీ కొంచెం ముందుగానే రిటైర్ అయ్యారని భావిస్తున్నారు. ఇందులో వీరేంద్ర సెహ్వాగ్ పేరు కూడా ఉంది. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ నుంచి మరోసారి కీలక ప్రకటన వెలువడింది. ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 43 పరుగుల మంచి ఇన్నింగ్స్ ఆడాడు. దీన్ని చూసిన వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తాను ఇంకా రెండేళ్లు టెస్ట్ క్రికెట్ ఆడగలిగేవాడని అన్నాడు. ఖచ్చితంగా విరాట్ టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను గమనిస్తే.. ఇంకా రెండు సంవత్సరాలు సులభంగా ఆడగలిగేవాడని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కానీ ఈ నిర్ణయం వెనుక గల కారణాలను విరాట్ కోహ్లీ మాత్రమే చెప్పగలడని పేర్కొన్నాడు. ఇది కోహ్లీ వ్యక్తిగత నిర్ణయమని లేదా విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుందని సెహ్వాగ్ అన్నాడు. ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. భారత్, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మే 12న సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు రోహిత్ శర్మ మే 7న సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాలు వారం వ్యవధిలో రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులు చాలా ఆశ్చర్యపోయారు.



# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

**● కావాలనే కొందరు తప్పుడు ప్రచారం**

జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం



సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ రావాలి. థియేటర్ల పర్సంటేజీ విషయమై కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్ మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ-వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈనెల 30న జరిగే సమావే శంలో కమిటీ ఎవరనేది నిర్ణయిస్తాం అని వివరిం చారు. అయితే థియేటర్ల బంద్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, దాని ప్రతినిధుల నుంచి వచ్చే సమాచారమే అధీకృతం. దానికి మేము సమాధానాలు చెబుతాం. ఫిల్మ్ ఛాంబర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాయడం సరికాదన్నారు. . ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి ఇండస్ట్రీలోని సమస్యలను వివరిస్తామని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ అన్నారు.



# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్

**● మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ఫ్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.



# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ

మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్ధన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్ధన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్ధన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ప్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.

# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.






# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

**● సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు**

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్పు

**● పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన**

**● మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్**

జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరపునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. ఎంక్వయిరీ మొదలైంది. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్.. సంపూర్ణంగా వారికీ ఉపయోగపడే వాతావరణాన్ని ఇవ్వడానికి



డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సముఖంగా ఉన్నారు.. సినిమా రేట్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎన్టీవీకి వెల్లడించారు.